# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము

నెం. E3/122(01)/2025 -DPTO-NDL నంద్యాల, తేది. 09-04-2025.

## టెండరు ప్రకటన

నంద్యాల జిల్లా నందు గల డిపోలలో ఈ క్రింద తెలియపరచిన వివిధ కాంట్రాక్టు పనులను అవుట్ సోర్సింగ్ (OUTSOURCING) ప్రాతిపదికన చేపట్టుటకు అనుభవం, ఆసక్తి గల P.F. కోడ్ కలిగిన కాంట్రాక్టర్లు, మానవ వనరుల ఏజెన్సీ/సంస్థలు, సోషల్ సర్వీసు ఆర్గనైజేషన్స్ నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. పని వివరములు ఈ దిగువ తెలుపబడినవి. నెల వారి కాంట్రాక్టు విలువ నందు, నోటిఫికేషన్ నం. పిడి.-22/2024, తేది. 4-11-2024 ప్రకారం, కనీస వేతనములు/పి.యఫ్./ఈ.డి.యల్.ఐ.యఫ్/ఈ.యస్.ఐ. మరియు 7% ప్రాఫిట్ మార్జిన్ తో కలిపి ఇవ్వబడినది.

**1, డిపోలలో మెకానిక్స్ మరియు శ్రామిక్ (Asst.Mechanics) లను ఏర్పాటు చేయుట (జిల్లా వారిగా కాంట్రాక్టు) కేటాయింపు.**

| క్రమ సంఖ్య | డిపో | పనివారల సంఖ్య (Mechanics skilled workers) | పనివారల సంఖ్య (Asst.Mechanics) Sem-iskilled workers) | కాంట్రాక్టు విలువ | ధరావత్తు (EMD) రూ. | టెండరు దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|---|---|---|
| 1 | ఆళ్లగడ్డ | 1 | 3 | Rs.8,80,527/- | 5,00,000/- | Rs.885/- |
| 2 | ఆత్మకూరు(k ) | 4 | 0 | | | |
| 3 | బనగానపల్లె | 1 | 4 | | | |
| 4 | డోన్ | 3 | 5 | | | |
| 5 | కోయిలకుంట్ల | 2 | 4 | | | |
| 6 | నందికోట్కూరు | 6 | 0 | | | |
| 7 | నంద్యాల | 3 | 9 | | | |
| | | 20 | 25 | | | |

పైన తెలిపిన డిపోలలో బస్సుల మెయింటెనెన్స్ కొరకు, టెండరులో పేర్కొన్న విధంగా టెండరుదారుడు నిపుణులు అయిన మెకానిక్స్ మరియు అసిస్టెంట్ మెకానిక లను ఏర్పాటు చేయవలెను. సంస్థ అవసరాల దృష్ట్యా, కావలసిన సిబ్బంది సంఖ్య పెరగవచ్చును లేక తగ్గవచ్చును. జిల్లా వారీగా కేటాయించబడు ఈ టెండరునకు సంబంధించి ఈ క్రింది అంశములకులోబడి టెండరు ప్రక్రియ వుండును. కాంట్రాక్టు పొందిన వ్యక్తి ఒక నెల remuneration ను సెక్యూరిటీ డిపాజిట్ గా సంస్థకు చెల్లించవలెను. కాంట్రాక్టు కాల పరిమితి రెండు సంవత్సరములు కలదు. పనితనమును బట్టి, అగ్రిమెంట్ కాల పరిమితి మరి ఒక సంవత్సరము పొడిగించబడును.

**కాంట్రాక్టు పొందిన టెండరుదారుడు తప్పనిసరిగా ఈ క్రింది తెలిపిన ప్రకారము, మెకానిక్స్/ అసిస్టెంట్ మెకానిక్స్ లను డిపోలలో విధుల కొరకు పంపలెను.**

**(1) మెకానిక్స్ : (మెకానిక్ అభ్యర్ధులు ఈ క్రింది అర్హతలు కలిగి వుండవలెను. )**

1 ) తప్పనిసరిగా 18 సంవత్సరము లేక ఆ పైన మరియు 58 సంవత్సరములలోపు వయస్సు కలిగి వుండవలెను. ఎలాంటి క్రిమినల్ రికార్డు/పోలీసు కేసులు వుండరాదు.

2) గవర్నమెంట్ డాక్టరు (సివిల్ అసిస్టెంట్ సర్జన్ ర్యాంకు కు తక్కువ కాకుండా) గారిచే జారీ చేయబడిన ఫిట్నెస్ సర్టిఫికెట్ సమర్పించవలెను.

3) పిలువబడిన పనులకు సంభంధించి, అభ్యర్థి ఖచ్చితముగా సంభందిత ట్రేడ్ లో, ఐ.టి.ఐ./నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్ కలిగి వుండవలెను.

**(2) అసిస్టెంట్ మెకానిక్స్ : (అసిస్టెంట్ మెకానిక్ అభ్యర్థులు ఈ క్రింది అర్హతలు కలిగి వుండవలెను.**

1 ) తప్పనిసరిగా 18 సంవత్సరము లేక ఆ పైన మరియు 58 సంవత్సరములలోపు వయస్సు కలిగి వుండవలెను. ఎలాంటి క్రిమినల్ రికార్డు/పోలీసు కేసులు వుండరాదు.

2) గవర్నమెంట్ డాక్టరు (సివిల్ అసిస్టెంట్ సర్జన్ ర్యాంకుకు తక్కువ కాకుండా) గారిచే జారీ చేయబడిన ఫిట్నెస్ సర్టిఫికెట్ సమర్పించవలెను.

3) అభ్యర్థి కనీస అర్హతగా, ఐ.టి.ఐ./నేషనల్ ట్రేడ్ సర్టిఫికెట్ కలిగి వున్నవారు.

**(3) కాంట్రాక్టు పొందిన టెండరుదారుడు, అవుట్ సోర్సింగ్ విధానములో మెకానిక్ అభ్యర్థులను ఈ క్రింది ప్రాధాన్యత ప్రకారము, డిపోలలో విధులకు పంపలెను.**

A) మెకానిక్ అభ్యర్థులు నేషనల్ అప్రెంటీస్ షిప్ (NAC) మరియు ఏ.పి.యస్.ఆర్.టి.సి. నందు హెవీ వెహికల్ మెయింటెనెన్స్ లో, 3 సంవత్సరముల అనుభవం కలిగి వున్నవారు.

B) మెకానిక్ అభ్యర్థులు నేషనల్ అప్రెంటీస్ షిప్ (NAC) మరియు హెవీ వెహికల్ మెయింటెనెన్స్ లో, TML, AL, VECV & Volvo లేక వారి అధీకృత సర్వీసు సెంటర్లు/వర్క్ షాపు/డీలర్ ల వద్ద, 3 సంవత్సరముల అనుభవమును కలిగి వున్నవారు.

C) హెవీ వెహికల్ మెయింటెనెన్స్ లో, 5 సంవత్సరముల అనుభవం కలిగి వున్నవారు.

మెకానిక్ అభ్యర్థులకు ఏ.పి.యస్.ఆర్.టి.సి. నారమ్స్ ప్రకారం స్కిల్ అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించబడును.

## (pre-requisites for Tenderers)

A) ఈ క్రింది లైసెన్స్ కలిగి వున్న కాంట్రాక్టర్లు/మ్యాన్ పవర్ సప్లయ్ ఏజెన్సీలు మాత్రమే పై టెండరు నందు పాల్గొనుటకు అర్హులు.

(i) లేబర్ లైసెన్స్ (R&A) Act, 1970 (Labour Licence under (R&A) Act, 1970),

(ii) పి.యఫ్.కోడ్ ( PF Code ) మరియు (iii) ఈ.యస్.ఐ. కోడ్ (ESI Code)

**C) టెండరుదారులు ప్రకటించబడిన సమానమైన రెమ్యూనరేషన్ ను, ప్రతిపాదించినట్లయితే, టెండరు కమిటీ వారిచే, టెండరు ఎంపికను లాటరీ ద్వారా నిర్ణయించబడును.**

## 2. బస్ స్టేషన్ ఆవరణ మరియు ప్లాట్ ఫారములు ఊడ్చుట మరియు శుభ్రపరచుట

| క్రమ సంఖ్య | డిపో/బస్ స్టేషన్ | కావలసిన పనివారాల సంఖ్య (unskilled) | కాంట్రాక్టు విలువ | ధరావత్తు (EMD) రూ. | టెండరు దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|---|---|
| 1 | ఆళ్లగడ్డ | 4 | 60184/- | 50000/- | 885-00 |
| 2. | కోయిలకుంట్ల | 4 | 60184/- | 50000/- | 885-00 |

పైన తెలుపబడిన బస్సు స్టేషన్ ఆవరణ మరియు బస్సు స్టేషన్ ప్లాట్ ఫారంలు ఊడ్చి శుభ్రపరుచు విధులు నిర్వహించుట మొదలగు వాటికి సంబంధించి, టెండరులో పేర్కొనిన విధంగా టెండరు దారుడు పనివారలను ఏర్పాటు చేయవలెను. ఈ టెండరులకు సంబంధించి టెండర్ల ఎంపికకు ఒక వేళ, సోషల్ సర్విస్ ఆర్గనైజేషన్లు ఒకరి కన్నా ఎక్కువ మంది సమానమైన రుసుము ప్రతిపాదించి ఉంటే, టెండరు ఎంపిక లాటరి ద్వారా నిర్ణయించబడును. బస్సు స్టేషన్ స్వీపింగ్ కాంట్రాక్టు పొందిన వ్యక్తి 3 నెలల remunerationను సెక్యూరిటీ డిపాజిట్ గా సంస్థకు చెల్లించవలెను. కాంట్రాక్టు కాల పరిమితి రెండు సంవత్సరములు కలదు. పనితనమును బట్టి, అగ్రిమెంట్ కాల పరిమితి మరి ఒక సంవత్సరము పొడిగించబడును. కోయిలకుంట్ల బస్ స్టేషన్ పనులకు సంభందించి, గౌరవనీయ కోర్టు (W.P) ఉత్తర్వులు/నిభందనలకు లోబడి ఉండును. ఇతర నియమ నిబంధనలు టెండరు ఫారము నందు పొందుపరుచబడినవి.

## 3 . సి.క్లాస్ బస్ స్టేషన్ల ఆవరణ,ప్లాట్ ఫారములు ఊడ్చుట/శుభ్ర పరచుట మరియు మరుగుదొడ్ల నిర్వహణ

| క్రమ సంఖ్య | డిపో/బస్ స్టేషన్ | ధరావత్తు (EMD) రూ. | టెండరు దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|
| 1 . | కొలిమిగుండ్ల | 10,000-00 | 295-00 |
| 2 . | గడివేముల | 10,000-00 | 295-00 |
| 3 . | సుండిపెంట | 10,000-00 | 295-00 |

పైన తెలుపబడిన "C" క్లాసు బస్ స్టేషన్లకు సంబంధించి, బస్సు స్టేషన్ ఆవరణ మరియు బస్సు స్టేషన్ ప్లాట్ ఫారంలు ఊడ్చి శుభ్రపరచుట మరియు మరుగుదొడ్ల నిర్వహణ కొరకు, సోషల్ సర్విస్ ఆర్గనైజేషన్లు/వ్యక్తులు పాల్గొనవచ్చును. **"ఎవరికి ఎవరు చెల్లింపు లేని విధానములో"** (No payment on either side basis) టెండరు వేయు వారికి, టెండరు నియమ నిబంధనల ప్రకారము, కమిటి నిర్ణయము మేరకు టెండరు కేటాయించబడును. బస్సు స్టేషన్ నందు మరుగు దొడ్ల నిర్వహణ కాంట్రాక్టు పొందిన టెండరు దారుడు మరుగుదొడ్లు ఉపయోగించుకొను వారి నుండి ఒక్కరి నుండి రూ.2/- యూజర్ చార్జీలు వసూలు చేసుకోవచ్చును. మరుగుదొడ్ల నిర్వహణ వాటితో పాటు బస్సు స్టేషన్ యందు ఉన్న ఓపెన్ యురినల్స్ మరియు స్వచ్చభారత్ యురినల్స్ కూడా శుభ్రం చేయవలెను. ఓపెన్ యురినల్స్ మరియు స్వచ్చభారత్ యురినల్స్ కు సంబదించి ప్రయాణీకుల నుండి ఎలాంటి రుసుము తీసుకోకూడదు మరియు సంస్థ కూడా ఎలాంటి రుసుము చెల్లించదు. **సోషల్ సర్విస్ ఆర్గనైజేషన్లు/వ్యక్తులు, స్థానికులు మరియు స్థానిక జిల్లా పరిధిలో రిజిస్టరు కాబడిన వారు మాత్రమే, టెండర్లలో పాల్గొనుటకు అర్హులు.** కాంట్రాక్టు కాల పరిమితి రెండు సంవత్సరములు కలదు. పనితనమును బట్టి, అగ్రిమెంట్ కాల పరిమితి మరి ఒక సంవత్సరము పొడిగించబడును. ఇతర నియమ నిబంధనలు టెండరు ఫారము నందు పొందుపరుచబడినవి.

## 4 . బస్ స్టేషన్ యందు మరుగు దొడ్ల నిర్వహణ.

| క్రమ సంఖ్య | డిపో/బస్ స్టేషన్ | ధరావత్తు (EMD) రూ. | టెండరు దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|
| 1. | ఆత్మకూరు | 75,000-00 | 885-00 |

పైన తెలుపబడిన బస్ స్టేషన్ నందు మరుగుదొడ్ల నిర్వహణ కొరకు, సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్లు మాత్రమె పాల్గోనవలెను. మరుగుదొడ్ల నిర్వహణకై, ఎవరైతే ఎక్కువ పారితోషికము చెల్లించుటకు సమ్మతితో, టెండరు వేయువారికి, టెండరు నియమ నిబంధనల ప్రకారము, కమిటి నిర్ణయము మేరకు, టెండరు కేటాయించబడును. బస్సు స్టేషన్ నందు మరుగు దొడ్ల నిర్వహణ కాంట్రాక్టు పొందిన టెండరు దారుడు మరుగుదొడ్లు ఉపయోగించుకొను వారు అనగా ఒక్కరి నుండి రూ.3/- యూజర్ చార్జీలు చొప్పున వసూలు చేసుకోనవచ్చును. మరుగు దొడ్ల నిర్వహణ వాటితో పాటు బస్సు స్టేషన్ యందు ఉన్న ఓపెన్ యురినల్స్ మరియు స్వచ్ఛభారత్ యురినల్స్ ను కూడా శుభ్రం చేయవలెను. ఓపెన్ యురినల్స్ మరియు స్వచ్ఛభారత్ యురినల్స్ కు సంభందించి ప్రయాణీకుల నుండి ఎలాంటి రుసుము తీసుకోకూడదు మరియు సంస్థ కూడా ఎలాంటి రుసుము చెల్లించదు. కాంట్రాక్టు కాల పరిమితి రెండు సంవత్సరములు కలదు. పనితనమును బట్టి, అగ్రిమెంట్ కాల పరిమితి మరిఒక సంవత్సరము పొడిగించబడును. ఇతర నియమ నిబంధనలు టెండరు ఫారము నందు పొందుపరుచబడినవి. (టాయిలెట్ టెండర్స్ నకు 6 నెలల లైసెన్స్ ఫీజు సెక్యూరిటీ డిపాజిట్ గా సంస్థకు చెల్లించవలెను)

## 5. O.P.R.S.(Online Passengers Reservation System inside Bus Stations)

| క్రమ సంఖ్య | డిపో | బస్ స్టేషన్-OPRS కౌంటర్ | ధరావత్తు (EMD) | టెండరు దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|---|
| 1. | కోయిలకుంట్ల | కోయిలకుంట్ల | 25,000-00 | 885-00 |
| 2. | నంద్యాల | నంద్యాల | 50,000-00 | 885-00 |
| 3. | డోన్ | డోన్ | 3,000-00 | 885-00 |
| 4. | నందికోట్కూరు | నందికోట్కూరు | 3,000-00 | 885-00 |

పైన తెలుపబడిన బస్ స్టేషన్ల యందు OPRS కౌంటర్ నిర్వహించుటకు ఖాళీ స్థలము చూపబడును మరియు సంస్థకు చెల్లించే అద్దె (Licence Fee) ఎవరు ఎక్కువగా చెల్లించుదురో, వారిని టెండరు కమిటివారి చర్చలకు లోబడి ఎన్నిక చేయబడును. కాంట్రాక్టు కాల పరిమితి రెండు సంవత్సరములు కలదు. పనితనమును బట్టి, అగ్రిమెంట్ కాల పరిమితి మరిఒక సంవత్సరము పొడిగించబడును. ఇతర నియమ నిబంధనలు టెండరు షెడ్యూల్ నందు తెలియజేయబడినవి.

## 6, నంద్యాల జిల్లాలో, బస్ స్టేషన్ల యందు, పిల్లర్ బోర్డులకు తగిలించబడిన ACP Cladded Pillars ద్వారా, ప్రకటనలను ఏజెంట్ ఖర్చుతో, ప్రదర్శించుట కొరకు,3 సంవత్సరముల కాల పరిమితికి, జిల్లావారి కాంట్రాక్టు)

| క్రమ సంఖ్య | డిపో | బస్ స్టేషన్ | క్లాస్ | పిల్లర్ల సంఖ్య | ధరావత్తు (EMD) రూ. | టెండరు దరఖాస్తు ధర రూ. |
|---|---|---|---|---|---|---|
| 1, | ఆత్మకూరు (k) | శ్రీశైలం | B | 7 | Rs.25,000/- | Rs. 885/- |
| 2. | నంద్యాల | నంద్యాల | B | 24 | | |

పైన తెలుపబడిన బస్ స్టేషన్ల యందు పిల్లర్ బోర్డు లకు తగిలించబడిన ACP Cladded Pillars ద్వారా, ప్రకటనలను ఏజెంట్ ఖర్చుతో. ప్రదర్శించుట కొరకు, సంస్థకు చెల్లించే అద్దె ( Monthly Licence Fee) ఎవరు ఎక్కువగా చెల్లించుదురో, వారిని టెండరు కమిటీవారి చర్చలకు లోబడి ఎన్నిక చేయబడును. గెలుపొందిన టెండరుదారుడు, సెక్యూరిటీ డిపాజిట్ ( 6 నెలల నెలసరి లైసెన్స్ ఫీ) చెల్లించవలెను. ఇతర నియమ నిబంధనలు టెండరు షెడ్యూల్ నందు తెలియచేయబడినవి.

## షరతులు

1. పైన తెలిపిన పనులకు విడివిడిగా టెండర్లు సమర్పించవలెను.
2. టెండర్ల ఎంపికకు సంబంధించి ఇతర నియమ నిబంధనలు సమానమైనప్పటికి, పి.ఎఫ్./ఇ.యస్.ఐ/GST/PAN కలిగి ఉండవలెను.
3. పైన తెలుపబడిన పనులను సంస్థ నియమ నిబంధనల మేరకు తెలిపిన విధముగా చేయవలెను.
4. టెండరు ప్రకటన క్రమసంఖ్య 1 మరియు 2లకు సంబంధించి భవిష్యత్తులో, పని వారల సంఖ్య పెరుగవచ్చును లేదా తగ్గవచ్చును. అప్పటి అవసరములకు అనుగుణంగా పనివారలను సమకూర్చవలెను.
5. నియమ నిబంధనలతో కూడిన టెండరు ఫారములను ఆయా డిపో మేనేజరు వారి కార్యాలయములలో, పైన తెలిపిన మొత్తములను చెల్లించి, తేది. **10-04-2025** నుండి తేది. **21-04-2025** వరకు, అన్ని పనిదినములలో ఉదయము 10.30 నుండి సాయంత్రము 05.00 గంటల వరకు పొందవచ్చును.
6. అన్ని విధముల పూర్తి చేసిన సీల్డ్ టెండరు ఫారములను జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము, నంద్యాల నందు ఉంచబడిన టెండరు బాక్స్ నందు తేది. **22-04-2025,** మధ్యహ్నాం 2 గంటలలోపు వేయాలి. టెండరుదారుల సీల్డ్ టెండర్లను అదే రోజు అనగా తేది. **22-04-2025** (మంగళవారము), మధ్యహ్నాం 3 గంటలకు టెండరుదారుల సమక్షమున తెరువబడును.
7. పైన తెలిపిన పనుల వివరములు ఇతర సమాచారము కొరకు టెండరు ఫారము వేయుటకు ముందుగా, సంబంధిత డిపో మేనేజర్ వారిని సంప్ర దించగలరు.
8. ఎ.పి.యస్.ఆర్.టి.సి./APPTD ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు టెండర్లలో పాల్గొనుటకు అనర్హులు.
9. కాంట్రాక్టు పొందిన టెండరుదారులు తప్పనిసరిగా, వారి పనివారలకు, రూ.10,00,000/- (పది లక్షలకు తగ్గకుండా) పనులు మొదలు పెట్టుటకు ముందుగానే, ప్రమాద భీమ చేయించవలెను.
10. పై టెండరు/టెండర్లనును ఎలాంటి కారణము తెలుపకనే రద్దు చేయుటకు, జిల్లా టెండరు కమిటి వారికి అధికారము కలదు. దీని పై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరములకు తావు లేదు.

**జిల్లా ప్రజా రవాణా అధికారి,**

**నంద్యాల**